నాటిక

లైసెన్సు

శ్రీ కవులూరి

[గతసంచిక తరువాయి]

ఫ్యూస్ ఏంచేస్తే,నీకొడుకురా? తాగుతాడు, గెంతుతాడు- నీకేమంట- నీ సొమ్ము ఏంపోయింది. నిన్న వెళ్లి పొతేత్తేగాని-

పిచ్చి : శనివదల్లంటావ్!... ఒక సారి వెళ్ళిరస్తా.

ఫ్యూస్ : నువ్వు లోపలికి ఎడితే నా కొంప మునుగుద్ది.

పిచ్చి : ఏం పరవాలేదు. నీకే అపాయం రాకుండా మోసేభారం నాది. వాళ్ళకు కన్పించకుండానే, నేను చూస్తానులే (అని లోపలికి వెళ్తాడు. అతనితోపాటు ఫ్యూసుకూడ వెళతాడు. కొన్ని క్షణాలు గడుస్తవి. ఇంతలో కారు హారన్ వినిపిస్తుంది. ఫ్యూస్ గాభరాగా, పిచ్చివాణ్ణి లాక్కుపస్తాడు పిచ్చివాణికి భూస్వామి ఎదురుపడతాడు)..

పిచ్చి : నమస్కారమండీ దొరగారు.

భూస్వా (నమస్కారంచెడతాడు)

పిచ్చి : ఊళ్ళోకుంజేనా అండీ.

భూస్వా : ఎక్కడకుండి అయితే నీకేం ?

పిచ్చి : ఆహా, ఏంలేదు. (భూస్వామి భద్రుని లోపలికి వెళ్ళిపోతాడు)— అదీ, పెద్దల లక్షణం అలాగుండాలి. ఎక్కడనుండి అని అడిగేప్పటికి ఎలాశిక్షపెట్టాలిచ్చిందో- ఆయన గ్రామంలో, ఈ అహింసా మూర్తి చేసే దురంతాలు అంతుండదను కోను- ఏమని అడకూడదు. ఆయన దురంతాలన్నిటినీ కప్పిపుచ్చేసి, వారి అధికారమూ, ఇదీను. (కానీ వైకెరేస్తాడు).

ఫ్యూస్ . గోడఁతో మాట్లాడుతున్నావా ?

పిచ్చి : మీ రందరూ గోడఁని నేనసలోపడంలేదే! నా మాటలు మానవ హృదయాంతరాళాల్లో ప్రవేశించి, సంచలనం కలిగిస్తే చాలు — కల్గిస్తాయని నాకు నమ్మకమూ ఉంది.

ఫ్యూస్ : ఆహ్హో.

పిచ్చి : మరేమిటనుకున్నావ్-?

ఫ్యూస్ : పిచ్చాడివైనా, గర్వం పాన ఉందిరా.

పిచ్చి : ఆ గర్వం వాడిదాదుగా- అది గ్రామిక సహజ శక్తిది.

(ఇంతలో త్రాగినవాడొకడు, రోడ్డుమీదపోతూ, తూలూ ఈపాట పాడుతున్నాడు)

సురకమంటే ఎక్కడుంది
సరకమన్నా, సరకమన్నా
సరలోకమే కదర ॥

పిచ్చి : చూడు, మన బ్రదర్, ఖుషాలో హుషారుగా, మంచిపాట పాడేస్తున్నాడు.

(అని త్రాగుబోతు దగ్గరకు వెళ్ళి) ఏంటి అన్నాయ్, జోరుగా పాడేస్తున్నావ్ - ఇవ్వాళ డోనా ఎక్కువ పడినేమిటి ?

త్రాగు : (మంచిని పాలా) ఎవడ్రా నీవు - ఆ- ఆ-

పిచ్చి : నేను నీ స్నేహితుణ్ణిలే.

త్రాగు . బలే ! బలే ! అయితేపద ఊ, పద.

పిచ్చి : ఎక్కడికి ?

ఫ్యూస్ : నీకూ తగిలిందిలే సాన్సు

త్రాగు : ఎక్కడికి ?— కీ— ఎక్కడికేంట్రా ?— దుకాణానికి ఇంకో డాము ఏసుకుందాం- దా- (లాగుతాడు) అరే, రమ్మంటే.

పిచ్చి : నాకలవాటులేదు. నేను రాను.

త్రాగు : షా! తాక్కుపోతే మనిసే కాదురా- దా -(నేలవాటు సేత్తాగా. రుసినూత్తే వదల్తాలేంటి ఆ, రా.

పిచ్చి : నీవూకర్దు - నేమారాను

ఫ్యూస్ : పోరా! నువ్వుకూడ ఏసుకురా.

త్రాగు . నూదు - పోనీ ఆడిమాట ఇను - నువ్వొత్తేగాని కదలను... నూదు. (అని డబ్బుచూపుతాడు)

పిచ్చి : ఇక్కడవద్దు, ఏ పోలీసైనా చూస్తే పట్టుకుంటాడు- ఆచెట్టు చాటున ఉందాం - రా.

త్రాగు . షా! పిరికిమన్నాసి... పిడురా నన్నట్టుకోనేద...అసలు నే తాగానని పిడురా అనేది. అట్టా, నేనూ, బాయీ బాయీలం, నన్నాల్లు మట్టుకోరు.

పిచ్చి : వాళ్ళు పట్టకునేది నిన్నే. అమ్మోవాళ్లేమకాదు...ఎందుకు త్రాగు తావన్నయ్యా ?

త్రాగు . ఒరి పన్నాసి - పన్నాసి చంకేహం - పనిసేసి వల్లుపులిసిపోయి నాది - ఇంటికి పోతే నరకం. ఒక కలాను ఏకుకుంటే, నూదునాయుబ్బా

వెంక . నీతిగా బ్రతకమంటేను.

పిచ్చి : ఏం, అది తప్పా ?

వెంక తప్పా, తప్పాన్నాం - ఈ సమాజమే అవినీతిపుట్ట.

పిచ్చి : అలాగా తమ్ముడూ... ఎవరో నీతిగా లేరని నీవూ ..

వెంక ఆ వేదాంతమే వద్దు.. ఈ సమాజంలో నీతిగా బ్రతుకుతున్నామని గుండెమీద చేయివేసుకుని చెప్పేవారిని పట్టుమని పదిమందిని చూపించు ..మరి చూడు ఈ పెద్దలంతా త్రికరణశుద్ధులు చెప్పేవారేగా. మరి వారే అవినీతిని ప్రోత్సహిస్తూనే, అవినీతిలోనే బ్రతుకుతున్నారే— అలాంటప్పుడు.

పిచ్చి అయితే, మరి ఇంత అసమానతలోను, అవినీతిలోనూ బ్రతకే సమాజాన్ని మహత్తర సమాజమని చెబుతూ, మనల్నందర్నీ కాగలించుకోమంటారే ఈ పెద్దలంతా ?

వెంక : అదంతా మోసం! అవన్నీ పైపై మాటలు.

పిచ్చి : అమ్మబాబో, పెద్దవారి నంతమాటే!...

వెంక : బ్రతుకు దెరువు తెలిసిన వాడెవ్వడూ, నీతిగా బ్రతకమని చెప్పడు .. అట్లా చెప్పేవాడెవ్వడో వాడికి బ్రతుకు దెరువు తెలిసి పిచ్చివాడన్నమాట. క్లిబ్బులపై ఎంతమంది సంపాదిస్తున్నాడో తెలుసా ?

పిచ్చి : అంతేనంటావ్? అలాంటపుడు ఈ సమాజం మొత్తం మారాలే-

వెంక : అది నాకు తెలీదు మారుతుందని నేను నమ్మను.

పిచ్చి పోనీ, మారాలంటే, పెద్దవారితో పాటూ, నీవూ కోపేమేనా ?

వెంక నా కెందుకూ, కోపం ?

పిచ్చి ఏదీ, ఎవరికీ కోపం లేకుండా ఉంటుంది నే చెప్పినట్లు అను-మనల్ని పెద్దలుకూడ మెచ్చుకుంటారు. పనుల కిష్టంపై నీకిన సంపాదించి కనుకే ఈ పదిమందికోసం, ఈ దరిద్రంతో అవినీతితో సమాజం శాశ్వతంగా బాధపడాలంటావ్ ?— మరేలే-అను-నీవూ అను "సమాజం ప్రతిష్ట పెరగాలంటే, అవినీతి అపమానతలు కల్గిస్తాయి."

(వెంకట్రావు అప్రయత్నంగా అనేస్తాడు. రెండుసార్లు ఆ నినాదం అంటారు)

పిచ్చి . బహుశా, ఇట్లా అయితే బాగుంటుందేం ?

వెంక . ఆ విషయాలు నాకు తెలియనివి. కాలం మార్చడంమాత్రం ఎవరితరమూ కాదు

పిచ్చి . అది మానవుని చేతుల్లో ఉంది—మారదని చెప్పడం, మహా నేరంతో ప్రవహిస్తూన్న గ్రామిక శక్తిని అర్థంచేసుకోలేక పోవడమే తమ్ముడూ. కాలానికి కళ్లేంవేసి, సరైన రీతిలో, గ్రామికశక్తితో పాటు పురోగమించు-అప్పుడే అవినీతి ఎక్కడుంటుందో చూద్దువుగాని ?

వెంక: నువుచెప్పేదినాకు యోచనయం.

పిచ్చి: పోనీ, నీ చిన్నప్పటికీ, ఇప్పటికీ, రోజులు మారాయా లేదా ?

వెంక . మారాయిలే.

పిచ్చి దాన్నే, కాలం మారడం అంటాం.

వెంక : పోనిద్దూ, ఆ గోల నాకేం తెలీదు

(ఫ్యూస్ ప్రవేశించి)

ఫ్యూస్ ఆ పిచ్చాడు చెప్పేది, ఆ పిచ్చాడికే తెలవదు.

వెంక అందుకే వాణ్ణి పిచ్చాడన్నాం.

పిచ్చి ఆగండోయ్-మంచి పాట పాడితే, మీకు సరదాగా ఉంటుందేమో.

ఫ్యూస్ ఇదీ, ఏనో పిచ్చిపాటే.

వెంక వాడు మాట్లాడిందంతా పిచ్చి వాగుడే.

పిచ్చి నాలోపాటు, గొంతు కలపండ్రా, ఏంకొంప మునగదు .. పేకాటాడే అన్నయ్యలూ.

పాట రెక్కలు ముక్కలు గాగ
సంపాదించిందంత
తేను బియ్యానికేరాదు
పేకాళ్ళ బ్రతుకంత
బక్కచిక్కిన బ్రతుకు,
ఉన్నాళ్లకేమయ్యా
ఎవ్వైన చెబుతారు
ఎవ్వైన చెబుతారు
ఓ, లేని అన్నయ్యలూ,
లేవండయా, మీరు
లేవండయా
కాపుసారా మాని
తెలివినీ సంపాయించి
ఐ క్యతతో మీరు
మీశక్తితో మీరు
సంఘాన్ని మార్చండి ॥అ॥

త్రాగు : ఎవడొకే ఈడు,తాగుడు మానమంటాడు.

పిచ్చి అదికాదన్నాయ్ పంపొందించిన నాలుగు డబ్బులతో పంపొట్టయినా నింపుకోవాలిగాని-

త్రాగు . పెప్పాపులేవోయ్ నీరంగనీతులు-నే పాడతా నూదు.

నేను పాపీపాపట్టి
పిన్నదాన్ని నూపు నూదు
సురకమంటే, సురకమా
సురకమంటే సురకమా.

వెంక : తాతకు, ఇంకా చింత చావలా.

పిచ్చి : పాపం! ఎంత అమాయికత్వం! దరిద్రాన్ని, కష్టాల్ని కాసేపు ఇట్లా మరచిపోతాయి కాబోలు.

[ఇంతలో పోలీసు ప్రవేశిస్తాడు.]

పోలీ ఇక్క డెవరయ్యా తెగ అల్లరి చేస్తున్నారట ?

పిచ్చి : ఓ! మీరా! శాంతిభద్రతలు కాపాడేవారా! నమస్కారాలు! ఎవరూ ఏమీ చేయడంలేదుసార్. శాంతి భద్రతలు భద్రంగానే ఉన్నాయిసార్—మీపని ఇక్కడేమీ లేదు.

(ఇంతలో పేకాట ఆడేవారందరూ కంగారుగా పేకముక్కలు ఆటయిటూ పరుగెత్తబోతారు)

పోలీ : ఆగండి - ఒకడుగు ముందుకు వేశారంటే జాగ్రత్త ..అసలు నువ్వెవడివ్ -పోలీసు స్టేషనుకు ఫోను వస్తే—ఫ్యూస్, ఎవరూ గొడవ చేస్తుంటే ?

(ఫ్యూస్, వెంకట్రావును, పిచ్చివాణ్ణి చూపుతాడు)

పిచ్చి : మేం గొడవచేస్తున్నదీ లేనిదీ, మీకు కన్పించడంలేదూ మళ్ళీ మాసోదరుణ్ణి అడగడ మెందుకు?

త్రాగు . నానుతాగలేదు.

పోలీ : ఆగు. (అని త్రాగుబోతును పట్టుకుంటాడు)—

త్రాగు . నేను తాగలేదంటే ?

పోలీ : ఏకిశాక్గాని, స్టేషనుకు వెళ్ళాలి...అక్కడకూర్చో.

త్రాగు : ఎందుకు ?

పోలీ : ఎందుకా ? తాగి తందనాలాడుతున్నందుకు.

త్రాగు : బోలెడుమంది తాగుతుండారు.

పోలీ. ఎంతమంది తాగితే నా కెంటకు ?

త్రాగు నేను తాగలేదు. నాకు పొత్తే తాగాను.

పిచ్చి : వాళ్ళు మామూలుయిస్తా-

పోలీ . ఏకిశావులే- నోరుముయ్. నువ్వెటువంటి (పిచ్చివాడు వస్తాడు) - నోరుతెరవు

పిచ్చి : దేనికి ?

పోలీ . తెలుస్తావా ? లేదా ?

పిచ్చి దేనికి ?

పోలీ. దేనికా (అని చొక్కా పుచ్చుకుంటాడు)

పిచ్చి: (చొక్కా విదిలించుకుని) వదలండి సార్- వదలండి - అధికార ముందని అనవసరంగా దేయిదేయిలో కండి- తాగుడూ, గీసుడూ మనకు పనికిరాదే.

పోలీ నీకు కళ్లు నెత్తి కొచ్చాయిలే- నీ పని స్టేషనులో.

పిచ్చి ఈ దబాయింపులు తెలియనివాళ్ళదగ్గర .. మరే కాని, మీరు చట్టాన్ని రక్షించడానికే వచ్చారా ?

పోలీ. మీరా పేకముక్కలు జత్తోపుచ్చుకోండి.

ముగ్గురు ఏకో తప్పుపోయిం దయ్యాగోరు. (అని ప్రతిమాలుతారు)

పోలీ మీకు రోడ్డుమీదనటరా పేకాటలు.

పిచ్చి వాళ్ళకు అడుకు నేందుకు క్లిబ్బులు లేవుగా క్లిబ్బులు.

పోలీ : అరేయ్, అట్టే వాగితే, పిచ్చి ఆస్పత్రికి పంపిస్తా తెలుసా ?

పిచ్చి (నవ్వి) పిచ్చి ఆస్పత్రికా? ఎందుకుసార్-ఈ సంఘమే ఒక పిచ్చి ఆస్పత్రి అయితేను.

వెంక . వీడు పిచ్చివాడు.

పోలీ నీ పేరేరవు ?

వెంక ఇక్కడ ఒకరితో పనుండి ఉన్నానులెండి.

ఫ్యూస్ మీకు ఫోన్ చేసింది, ఈయనకోసంకూడానండి.

పోలీ . అయితే, పోలీసు స్టేషనుకు నీవూ రావాలి.

వెంక నే నేం చేశానని ?

పోలీ . తెగొడవ చేస్తున్నావట ?

వెంక . ఉన్న వ్యవహారమంతా ఆ 'ఆట'లోనే ఉంది - నే నేం చెయ్యలేదు

పోలీ అదంతా నాకు తెలీదు. నాకు ఫోన్ వచ్చింది అంతే.

వెంక అయితే, మీరు రావాలంటే, రావాల్సిందేనే ఏమిటి ?

పోలీ . మాట్లాడకుండా.

పిచ్చి నే నిందాకానే చెప్పాను కదూ తిమ్మడూ-నా మాటవింటావా? మరి మనపెద్దల న్యాయం సార్ ఇది... సార్, పేకాట నేరమాసార్ ?

పోలీ . నోరు ముయ్యమన్నానా ?

పిచ్చి తెలీక అడిగినా తప్పేనా సార్ .. పేకాట నేరమేనాసార్ ?

పోలీ . నేరమే.

పిచ్చి ఎవరాడినా నేరమేనా సార్ ?

పోలీ : (కొంచెం కోపంగా) - ఎవరాడినా నేరమే సార్ ?

పిచ్చి . తాగినా నేరమేనాసార్ ?

పోలీ . (కోపంగా) నేరమే సార్.

పిచ్చి :- ఎవరుత్రాగినా నేరమేనా సార్ -

పోలీ : ఎవరు త్రాగినా నేరమే సార్ ! ఏమిట్రా నీత్రాస్ ఎజ్జామినేషన్ పద, స్టేషనుకు పద.

పిచ్చి థాంక్యూ సార్. నే కొందుకు సార్ - పిచ్చివాణ్ణి

పోలీ : స్టేషనుకు వస్తేగాని ఆ పిచ్చి వదలదు.

పిచ్చి : ఒక చిన్న సందేహం ఉందిసార్.

పోలీ : ఏడవండి సార్.

పిచ్చి : ఏడుస్తా సార్ - మీకు సహాయం చేస్తాను - ఇంకా కొంత మంది నేరస్థులను చూపుతాను. అరెస్టు చేస్తారా సార్ - శేక అట్లా చూపడం కూడా నేరమా సార్.

పోలీ : అది ఎందుకు నేరమవుతుంది ? .. దప్పన చూపు.

పిచ్చి . తొందర పడితే పనులవుతాయటండీ నేను చూపేవారంతా కల్పర్డ్ జూకగాళ్ళు-కల్పర్డ్ డ్రంకర్సు ఏమనుకున్నారో- మరి వాళ్ళు నేరస్థులేనాసార్ ?

పోలీ . ఆ వాళ్లూ నేరస్థులే.

పిచ్చి : అయితే, పదండి. అక్లబ్బులోనికి. అక్కడ జరిగే భాగోతమంతా

పోలీ . అందులోనికి మేం వెళ్ళడానికి వీల్లేదు. వాళ్ళకు లైసెన్సు ఉంది. అందుకల్ల-

పిచ్చి : ఇదేంటా పైనా- నేరానికి లైసెన్సు ఏమిటిసార్ ?- ఇదేం న్యాయంసార్.

పోలీ : అన్నీ నా కనవసరం.

పిచ్చి : మీరు చట్టాన్ని కాపాడుతున్నారు కదాసార్ - పేకాటకు లైసెన్సు, త్రాగుడుకు లైసెన్సు, వ్యభిచారానికి లైసెన్సు- మరి దేవుడు మేలుచేస్తే- మీరు దూజ్ అన్నిటినీ పాటిస్తున్నారా ?

పోలీ : అదంతా నీకనవసరం - పద - స్టేషనుకు పద.

పిచ్చి : నేనెందుకుసార్, నేను ఏనేరం చేశాను?

పోలీ . అట్లా రోడ్డుమీద అరిచి వగడుకు.

పిచ్చి : అరిచింతేముంది సార్ ?- ఉన్నదిజం చెప్పాను. కన్పించే సంగతిన్ని అడిగాను. అదీనేరమేనా ?- నిజంచెప్పడం న్యాయాన్ని కాపాడ్డం

పోలీ ఆ సహాయం నిన్నెవడడిగాడు, నిజాన్ని నిన్నెవడు చెప్పమన్నాడు ?

పిచ్చి . అదేమిటిసార్ - ఒకళ్ళు చెప్పకుండేమిటి ? -నిజం చెప్పడం కూడా నేరమేనాసార్ ?

పోలీ : ఆ నేరమేసార్ - తమకు దయచేయండి.

పిచ్చి : ఇదెక్కడా చూడలేదు సార్.

పోలీ : ఇక్కడచూశావుగా.

పిచ్చి : లైసెన్సుకు అవ్వత లేమిటి సార్ ?...పైసాలేనాసార్?

పోలీ . అదినాకు తెలీదు-తెగవాగుతున్నావ్-పద-

పిచ్చి . "ఉన్నవారి కొకనీతి
లేనివారి కొకనీతి
ఏలుండయ్యా లోకాన్ని
ఎంతకాల మేలతారో."

(సమాప్తం)

స్వీకారం

ఆంధ్రవాణి

(ప్రణాళికల సచిత్ర మాసపత్రిక)

సంపాదకులు.

శ్రీ యస్. శ్రీకాంతం

సంవత్సర చందా ఆరు రూపాయలు

విడిప్రతి . 50 నయాపైసలు

ప్రతులకు : ఆంధ్రవాణి, కోయిలకుంట్ల, కర్నూల్ జిల్లా.

★

గురుకులవాణి

(విద్యా విషయక మాసపత్రిక)

సంపాదకులు :

శ్రీ యల్. చిరంజీవిరావు, యం. ఎ.

సంవత్సర చందా :

2 రు. 50 నయాపైసలు.

విడి ప్రతి . 30 నయాపైసలు.

ప్రతులకు .

గురుకులవాణి, విజయవాడ-2.

భోపాల్ జైలులోవున్న 18 గురు సోషలిస్టులు తమను రాజకీయ ఖైదీలుగా పరిగణించడంలేదని బుధవారం నాడు నిరాహారదీక్ష బూనారు.

కథానిక

మహాపురుషుని జీవితచరిత్ర

శ్రీ సపటి రామస్వామి

గౌతమబుద్ధుడు, ఏసుక్రీస్తు మొదలగు మహాపురుషుల అవతారం చాలించిన బాలా కతాబ్దాలతరువాత మహాపురుషుడు ఆనందరావు అవతరించాడు.

ఆనాటిరాత్రి భోజన వస్త్రంపడుతోంది. వెంకాయమ్మ చింతచెట్టుక్రింద పడుకొని మూలుగుతోంది. ఇంతలో ఓ మూల కుక్క ఒకటి దీర్ఘంగా మొరిగింది. దిక్కూమొక్కూలేక వెంకాయమ్మ ఎంతో భయాందోళనతో ఆ రాత్రిని గడిపింది. తెల్లవారుఝామున వెంకాయమ్మ మగశిశువును కన్నది.

ప్రక్కనేవున్న రైలుస్టేషనులో అప్పుడే వచ్చి నిల్చిన రైళ్ళలోల వెంకాయమ్మ చెవుల్లో పోట్లు పొడిచింది. రైళ్ళు వాయిస్తున్న మంగళ వాయిద్యాలు మధ్య దిక్కులేక చింతచెట్టుక్రింద, బురదలో, పెరిగిన ఆ శిశువు మహాపురుషుడు అవుతాడనటంలో ఆవాడు బాగా నమ్మకముంది.

ఆనందరావు పుట్టుకతోనే ఈ లోకంలోని అవినీతిని తలచి చాలా నేపు ఏడ్చాడు. వెంకాయమ్మ చనుకుడిచి మత్తెక్కి దుఃఖాలను దూరంగా తోసేసి ఆనందంగా నిద్రపోయాడు.

వెంకాయమ్మ ఈ లోకాన్ని అదుక్కొని జీవిస్తూ ఆనందరావును పెంచుతోంది.

గాంధీనగరంలో పెద్ద హోటల్ ముందు నిలబడి దీనంగా అడుక్కుంటోంది వెంకాయమ్మ. చంకలోవున్న ఆనందరావు ప్రపంచానికి ఆనందాన్ని ప్రసాదించదలచి ఆనందంగా నవ్వుతున్నపుడు హోటలులోంది ఒకాయన బయటకువస్తూ ఆనందరావు చిన్ని జేబులో 'కండి పొరలా'ని పెట్టి ఆనందాన్ని, ఆ తరహా నవ్వును నేర్చుకున్నాడు. ఆయన ఇపుడు సినిమాలో హాస్యనటుడుగా, తాను నవ్వి, లోకాన్ని నవ్విస్తూ, ఆనందరావు ఆశయాలను, సిద్ధాంతాలను అమలు పరుస్తున్నాడు.

సాయంకాలం పూటల్లో చింతచెట్టుక్రిందపేరి కొడుకు ప్రసాదించే ఆనందాన్ని వెంకాయమ్మ అనుభవిస్తుండేది. ఆనందరావు పుట్టిన తరువాత చింతచెట్టు ఐదుపాళ్లు పూచి కాచింది.

ఆనందరావుకు మాటలువచ్చాయి. "నాన్న ఎక్కడ? అని ప్రశ్నించాడు. వెంకాయమ్మ కళ్లలో నీరుకమ్ముకొంది. "ఎవరనిచెప్పను"? ఆకాశంలోకి కళ్లు పెట్టి చూపి "అక్కడ- మబ్బులపైన- కనపడుడు...దేవుడు" అన్నది.

వైకుంఠ ఏకాదశినాడు, కృష్ణానది ఒడ్డున చింపిరిగుడ్డ పరచి, ధర్మానికి అరచిఅరచి, వెంకాయమ్మ ప్రక్కకు ఒరిగింది. ఆమె మీదనుంచి పేడిగాలి ఆనందరావుకు తగులుతోంది. తీవ్రమైన జ్వరంతో వెంకాయమ్మ బాధపడి వైకుంఠానికి చేరుకొంది. వైకుంఠ ఏకాదశినాడు చచ్చి వైకుంఠానికి చేరిన ఆ బిడ్డ బిడ్డకత్తెను చూచి యాత్రికులు మెచ్చుకున్నారు. 'మునిసిపాలిటీ' పెట్టివాళ్లు శవాన్ని కట్టి తీసికెళ్ళిపోయారు.

ఆనందరావు స్వంత కాళ్ళమీద నిలబడ్డాడు. నడిచాడు. దేవుడ్ని చూపి, బెదిరించి, ధర్మాన్ని పొందే ఆలోచన పుట్టలేదు. ఒకని కష్టాన్ని దోచుకొనే ఆలోచన పుట్టలేదు ఆ విశాల నిర్మల హృదయంలో.

రైల్వే కాలనీలో పొరబడిన విద్యార్థులు పూడ్చితిని చింతచెట్టుక్రింద శయనిస్తుండేవాడు. చింతచెట్టు మరి కొన్నిసార్లు పూచింది, కాచింది.

ఇప్పుడిప్పుడే తల్లి అస్తి ఆనందరావుకు సంక్రమించటం మొదలైంది. ముఖంమీద చర్మం, చెవులు మీద తలలు పడుతున్నవి. కళ్ళ చిత్రల్లో రసికాలుతోంది, పొరబడిన విద్యార్థులు మాత్రమే స్వీకరించి ఓర్పును మౌనంగా ప్రచారంచేస్తున్న ఈ మహాపురుషుని అక్కడివారు తరిమివేశారు. తమ పుత్రరత్నాలకు ఈ "కుష్టు" వ్యాధి అంటుకోదా! మరి.

మహాపురుషులకు వారి జీవితంలో ఇటువంటి మర్యాదలను పొందవలసి వుంటుంది. ఆనందరావుకు ప్రతీకారం లేదు. మెదలకుండా వెళ్ళిపోయాడు.

తూర్పువైపున వున్న మిలిటరీ హోటల్లోని దోడ్డో వచ్చివేరాడు ఆనందరావు కుక్కలతోపాటు తనకు కూడా మంచి విందు వచ్చిపడుతుంది ఇక్కడి విద్యార్థుల్లో.

అగ్నిమాపకదళంవారి వారితటాకం రోడ్డున చింపిరి చాపలతో ఆనందరావు ఆశ్రయాన్ని నిర్మించుకొన్నాడు మరి ఎన్నిసార్లు చింతచెట్టు పూచిందీ, కాచిందీ ఆనందరావుకు తెలీదు.

విద్యార్థులు దుకిపి పోగుచేసి రాత్రిని దాచుకొన్న ఆహారాన్ని ఒక కుక్క తింటూవుండటం చూస్తున్నాడు. ఆనందరావుకు ఆడంబరం లేదు. కుక్కలతో సమానంగా బ్రతుకుతున్నాడు. అందువల్ల కుక్కను తరిమివేయలేదు. తాను బ్రతికుండగానే తన శరీరాన్ని, ఈగలకు, దోమలకు పంచి ఇస్తున్న ఈ మహాపురుషునకు కుక్కతోడేస్తున్న ఆహారాన్ని గురించి ఏ బాధా ఏర్పడలేదు. వేళ్ళచివర్లలో రసిని ఈగలు పీల్చివేస్తున్నా పట్టించుకోకుండా ఓర్పుగా చూస్తూ పూరుకున్నాడు.

ఒకనాటి రాత్రి, ఆనందరావు విద్యుద్దీపాలను వదులుకొని, సిమెంటు రోడ్డుమీద నడిచి వెళ్తున్నాడు. జనం ప్రక్కకు తప్పుకొని గొనుగుకుంటున్నారు. బట్టంగా వినబడటం లేదు. "ఈ సంఘం విధించిన ఏ పన్నూ కట్టకపోయినా, ఈ కుష్టు వెధవ ఈ సంఘం నిర్మించుకొన్న సిమెంటు రోడ్డును, విద్యుద్దీపాలను వాడుకొంటున్నాడు?" అదా!

మహాపురుషునికి ఈర్ష్య వుండదు. ఆనందరావు గంభీరంగా నడిచి వెళ్తున్నాడు తాను ఈ సమాజాన్ని కాపాడటంకోసం పరమాణు, ఆయుధాలను కనిపెట్టలేదు. ఆనందరావు సినిమాహాలు వద్ద ఆగాడు సినిమాకు వెళ్తున్న స్త్రీల ద్వారంవద్ద 'ఆ' అమ్మాయి నిలబడివుంది, గోడకానుకొని సుందర విగ్రహం. బుగ్గలు, పెదవులు గులాబిరంగు. ఆ సౌందర్యాన్ని ఆస్వాదించుచు నిలబడ్డాడు. ఆ సౌందర్య దేవత రాగి కానిని ఈ మహాపురుషుని పాదాలవద్ద పారవేసి వెళ్ళిపోయింది. తాను అనుభవించిన ఆనందానికి కృతజ్ఞత తెలుపుతుండగానే తన భౌతికంగానూ కడచి వెళ్ళిపోయి నట్లయింది. ఆనందరావు రాగి కానిని తీసుకో ప్రయత్నించలేదు తన కొందుకూ పనికిరాదు. ఆ అర్చనకు తటస్థించి రాలిన గులాబి రేకును గోళ్లూ తకూ లేని చేతుల్లోకి అతి ప్రయాసతో తీసికొన్నాడు నూకుక్కదగ్గరకు తీసుకొని వెళ్ళాడు రేకుల సువాసనను ముక్కు గ్రహించటంలేదు. "కష్టు"కు ధారవోసిన ఆ ముక్కు పున్నుపోట రంధ్రాలు మాత్రమేవున్నాయి. మంచి చెడుల మధ్య మహాపురుషునికి వ్యత్యాసం లేదు.

ఆ రాత్రి ఆనందరావు తన ఆశ్రమానికి వెళ్ళలేదు. నిద్రవచ్చేటట్టు లేదు. తీయని తలంపులు అలలుగా హృదయాన్ని మెలిపెడ్తున్నాయి. తెల్లవారిపోయింది. ఎండ తీవ్రమౌతోంది. వీపున దురదపుట్టుతోంది దాన్ని శాంతింప చేయటానికి విద్యుద్దీపస్తంభానికి వీపును రుద్దుతున్నాడు. మహాపురుషునకు శాంతి స్మశానంలో దొరుకుతుంది. ఆనందరావు దురదతో బాధపడుతూనే వున్నాడు. ఎండ వలన వేడెక్కిన సిమెంటు రోడ్డుపై జనం నడువలేక పోతున్నారు. ఆనందరావు రోడ్డుపై ఒరిగాడు. పొర్లుతున్నాడు. ఈగలు శరీరం అంతటా రక్తాన్ని పీలుస్తున్నాయి.

మహాపురుషునకు అంతిమ ఘడియలు సమీపిస్తున్నాయి. కొత్తని కేలు కనీ బాధుకుంటున్నాడు. హోటలు రేడియోనుంచి జాగస్వరనాదం ప్రసారమౌతోంది. ఆనందరావు తలను నేలకేసి బాదుకొంటూ కేవున్నాడు. ఆశ్చర్యం కొన్ని హృదయాలలో పుట్టుకున్నాయి "ఓర్వలేమి మీకెందుకు" అని. "మీరు సుఖంగా ఎందుకు జీవించలేరని", "ఆడంబరం మీకెందుకు" అని "జీవితంలో హెచ్చుతగ్గు లెందుకని".

ఈ సంఘంతో ఏపాత్రా లేకుండా 17 సంవత్సరాల బ్రహ్మచారిగా మౌనంగా సద్భోధలుచేసి నిండు యౌవ్వనంలో ఆనందరావు నిర్యాణం చెందాడు. ప్రజల అంతిమ దర్శనార్థం కొన్ని ఘంటలు జనసమ్మర్దంగల ఆ నట్టనడి రోడ్డుమీద, మహాపురుషుని భౌతిక శరీరం వదిలివేయబడింది. రోడ్డుపై నడుస్తున్న వందలకొద్దీ ప్రజలు సంతాపం వెల్లడించారు.

ముసిసిపాలిటి పెట్టివాళ్లు మహాపురుషుని భౌతిక శరీరాన్ని పవిత్ర క్రిస్టానది ఒడ్డున ఇసుకలో పాతిపెట్టటానికి తీసుకువెళ్తున్నారు మహాపురుషునికెంట ఎవరూ వెళ్లలేదు అవసరం కూడా లేదు.

50 మేల చేళ్ళ పత్తి అమ్మకాన్ని అనుమతించే కాపన్నాన్ని వినెన్ హోవర్ ఆమోదించాడు.

సినిమా

విజయవాడలో బాలల చలనచిత్ర కమిటి ప్రదర్శనలు

జూలై 14వ తేదీన ఆదివారంవిజయవాడలోని విజయా టాకీస్‌లో (1) ఇద్దరు స్నేహితులు, (2) క్రిస్టఫర్ పందుగ, (3) మిరాకిల్ మిల్, (4) పారబాటుపని మొదలయిన చిత్రాలు పిల్లలకు ప్రదర్శింపబడతాయి. జూలై 21 ఆదివారం పిల్లలకు ప్రత్యేకంగా వైజా అటల పోటీలు వ్యాయామ పోటీలు, జాతీయ దినోత్సవం, వైజాలో నెహ్రూపర్యటన, భారత వైజామిత్రమండలి వైజా పర్యటన, భారతీయ సాంస్కృతిక ప్రతినిధిబర్గ పర్యటన, మదాం సన్‌యాట్ సేన్ భారత పర్యటన, గేటి వైజా, మొదలగు చిత్రాలు చూపబడుతాయి.

శంకరాచార్య చిత్రం

సెలెక్టెడ్ పిక్చర్సువారిచే నిర్మింపబడిన జగద్గురు శంకరాచార్య (హిందీ) ఈ నెల 19న వాహినివారిచే విజయవాడ- విజయాటాకీస్‌లో విడుదల చేయబడుచున్నది.

మాయాబజార్ శతదినోత్సవాలు

ఈనెల 21వ తేదీన మద్రాసులో మాయాబజార్ శతదినోత్సవాలు జరుపుటకు విజయా ప్రొడక్షన్సువారు నిశ్చయించినట్లు తెలుస్తోంది. డిస్ట్రిబ్యూటర్లను, ప్రదర్శకులను మద్రాస్ రావలసిందిగా కోరారు.

శర్వాణీవారి 'అక్కచెల్లెళ్లు'

వై చిత్రం ఆగస్టు మొదటి వారంలో విడుదలచేయుటకు డిస్ట్రిబ్యూటర్లు అయిన విజయా వారు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో శ్రీరంజని, అమరనాథ్, కృష్ణకుమారి, రమణారెడ్డి మున్నగువారునటించారు.

నాగేశ్వరరావు చలనచిత్ర వజ్రోత్సవాలు

ఈనెల 28వ తేదీన మద్రాసులోను, విజయవాడలోను ఆగస్టు మొదటి వారంలోను, ప్రఖ్యాతినిమానటుడు ఎ. నాగేశ్వరరావుగారునటించినచలనచిత్రాలవజ్రోత్సవాలజరుపుటకుచుకుకుగా ఏర్పాటుచేస్తున్నారు.ఈనెల28వ తేదీన విడుదలకానున్న 'దొంగల్లో దొంగ' చిత్రంతో ఇప్పటికి నాగేశ్వరరావుగారునటించిన చిత్రాల సంఖ్య అరవై అవుతాయి. ఈ సందర్భములో వై ఉత్సవాలు జరుగబోతున్నాయి.

చమ్రియా చిత్రాలు

ఈనెల 26 న 'రాజపుత్రరహస్యం' అనే తెలుగులో డబ్ చేయబడిన చిత్రం,తదుపరి ఆశోకవారి 'భూకైలాసం' ఆంధ్రలో విడుదల చేయబడుతున్నట్లు చమ్రియావారు తెలియజేస్తున్నారు

స్వీకారం

రాగహృదయం

రచన:

శ్రీ కె. వీరభద్రాచారి

శ్రీ పి. యస్. ప్రకాశదీక్షితులు

వెల . 12 అణాలు

ప్రతులకు . విజ్ఞాన ప్రభాస, భీమవరం, పశ్చిమ గోదావరిజిల్లా.

★

చప్రాసీ

రచన. 'పురాణం'

వెల . 50 నయాపైసలు

★

చిలకచదువు

వివిధ రచయితలు

వెల 62 నయాపైసలు

పై రెండు పుస్తకాలకు .

విశాలాంధ్ర ప్రచురణాలయం,

విజయవాడ-2

★

కొత్తలోకము

రచయిత శ్రీ జాషువా

వెల . రు 1.25 నయాపైసలు

ప్రతులకు . ప్రతి అందుకోగుంటూరు.

★

ప్రణయవిపణి

రచయిత . శ్రీ నళినీకుమార్

వెల : మూడురూపాయలు.

ప్రతులకు : ఉమా బుక్ సెల్లర్స్, అ